

సూర్య www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragnamagazine@gmail.com
బుధవారం 20 ఆగస్టు 2025
పేజీలు 8






# పోటీ పరీక్షల్లో... బారియర్స్‌ని బద్దలు కొట్టండి...!

UGC NET తెలుగు ★ SSC, RRB Exams Reasoning




General English

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి




ఎకానమి




జాగ్రఫీ

## ఏపీ, తెలంగాణాలలో జాబ్ క్యాలెండర్ త్వరలో...

# పోటీ పరీక్షల్లో బారియర్స్‌ని బద్దలు కొట్టడి...!

**పోటీ పరీక్షల ప్రిపరేషన్ అనేది అహర్నిశలు చేయవలసిన శ్రమ. పోటీ పరీక్షల్లో పోటీ నీతోనే మరియు నీవు చదివే నీ సబ్జక్టుతోనే. చుట్టుపక్కల ఉన్నవారితో నీవు పోటీ పడవలసిన అవసరం లేదు. నీవు సబ్జక్టుని పర్‌ఫెక్టుగా చదివావా లేదా?! పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలకు నీవు తృప్తి పడేటట్లుగా జవాబులు గుర్తించావా లేదా? అన్నదే ముఖ్యాంశం.**

నీవు, నీ ప్రిపరేషన్ మొండితనం, నీ పాజిటివ్ ఆలోచనా విధానం, ఓర్పుః ఇవే నిన్ను జాబ్ కొట్టేటట్లు చేస్తాయి. నిజానికి ఒక పోటీ పరీక్ష రాసిన తరువాత జాబ్ వస్తుందా? రాదా? అనేది పరీక్ష రాసిన నీవు తేల్చి చెప్పేయగలవు. ఎన్నో నెంబరు రాంక్ వస్తుంది? రాంక్ ఒకటా? లేదా రెండా? లేదా ఐదా? అనేది చెప్పలేము గాని, జాబ్ వస్తుందీ రానిది చాలా సందర్భాలలో చెప్పేయ వచ్చు. రిజల్ట్స్ కొరకు ఎదురు చూడట మనేది లాంఛనమే. అయితే ఉభయ తెలుగు రాష్ట్రాలలో త్వరలో రానున్న జాబ్ కేలండర్ జాబ్స్‌కి ప్రిపేర వ్వాలనుకున్న ఫ్రెషర్స్‌కి ఈ వ్యాసం ప్రధానంగా....


**ఎ) పోటీ లక్షల్లో ఉంటుంది :**

నిజం. కానీ జాబ్ కొట్టేవారికి కాదు. జాబ్ కొట్టేవారికి వారితోనే పోటీ. ఇంతకుముందే నేను మీకు చెప్పినట్లు మీ పోటీ పరీక్షల ప్రిపరేషన్ బలం, బలహీనతల వల్లే మీరు జాబ్ కొడతారు. అంతేగాని మీ చుట్టూతా ఉన్న బలగంతో కాదు. పోటీ లేకుండా ప్రపంచమే నడవదు. పోటీ ఎక్కడ ఉండదు చెప్పండి? పోటీ ప్రతిచోటా ఉంటుంది. ఆ పోటీ గురించి భయపడినారా? ఇక అంతే..... మీ ప్రిపరేషన్ బలహీనత అవుతుంది. పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో కొత్త, పాత అనేది ఉండదు. ఎవరు కష్టపడితే వారిదే విజయం. కష్టపడ కుండా, ప్రణాళికాబద్ధమయిన ప్రిపరేషన్ చేయకుండా జాబ్ వస్తుందని కలలు కనడం మూర్ఖత్వం అవుతుంది. ముందు సబ్జెక్టుని చక్కగా చదవండి. పోటీ పరీక్షల్లో అడిగే ప్రతి ప్రశ్న మీ సబ్జక్టులోంచే అడుగుతారు. బయటనుండి అడగరు. ఇండియన్ హిస్టరీ అని సిలబస్‌లో ఉంటే ఇండియన్ హిస్టరీనే అడుగుతారు కాని యురోపియన్ హిస్టరీని అడగరు.

**బి) సిలబస్ ఎక్కువ :**

ఇది అభూత కల్పన. ఒక పరీక్ష స్థాయిని బట్టి సిలబస్‌ని సెట్ చేస్తారు. మీరు చదివిన టెన్త్, ఇంటర్, డిగ్రీ సబ్జెక్టులకన్నా సిలబస్ ఎక్కువనా? చాలా మంది అంటుంటారు, సిలబస్ కొండలా గుంది, వామ్మో కరగదు, తరగదు అని. కానీ ఆ కొండనే పిండి చేయాలి. ఎలాగంటే ఆ కొండ నుండే కొంచెం కొంచెం రాయిని విరగదీయండి. కొన్నాళ్ళకు కొండే కరిగిపోతుంది. ఒక్కటి గమ నించండి. కొండలపై జలపాతాలు పడి, ఆ జల పాతాలు కొన్నాళ్ళకు కొండలనే పగుల గొడతాయి. దీనిని మించిన సంకల్పం మనిషిది. అనుకుంటే అవుతుంది, లేకపోతే కాదు. సింపుల్. సిలబస్‌ని చిన్న చిన్న ముక్కలుగా విభజించుకొని, వానిలోనే ప్రశ్నలు, జవాబులు రాబట్టుకుంటూ ప్రిపరేషన్ చేయాలి. ప్రిపరేషన్ ఓవర్‌నైట్‌లో జరగదు. కొంతకాలం పడుతుంది. ఇందుకు నేర్పు - ఓర్పు అవసరం.

**సి) బోలెడంత డబ్బు కావాలి :**



పోటీపరీక్షల ప్రిపరేషన్‌కి ఆర్థికానికిసంబంధం లేదు. ప్రాథమిక దశలో పుస్తకాలు, కోచింగ్‌కి కొంత ఖర్చు ఉంటుంది. ఆ ఖర్చుని ఈ రోజు ఒక ఎల్.కె.జి., యుకెజి అడ్మిషన్‌తో పోలిస్తే చాలా తక్కువ. నేడు దేశ వ్యాప్తంగా ప్రతి సబ్జెక్టులో ఆన్‌లైన్ క్లాసులు వచ్చేసాయి. ఎంచక్కా ఇంటిలో నుంచే కోర్సులను వినినేర్చుకోవచ్చు. యూట్యూబ్, వెబ్‌సైట్, పిడిఎఫ్‌లు, లైబ్రరీలు, ఇంకా వాట్సప్, టెలిగ్రాములలో వచ్చే అకాడమీ మెటీరియల్స్ ఇవి చాలు మీరు నిజాయితీగా ప్రిపేరవ్వడానికి. పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో నాకు తెలిసి మీరుకూడా లక్షలు, కోట్లు పోగొట్టుకోరు. అంత తెలివిలేని పిల్లలని నేను అనుకోను. ఈరోజున ట్రెండ్స్ మారిపోయాయి. ఏదో ఒక పార్ట్‌టైమ్ జాబ్ చేసుకోవచ్చును. దీనికి నేడు చాలానే అవకాశాలు ఉన్నాయి. మనసుంటే మార్గం ఉంది.

**డి) ఒత్తిడి భరించాలా? :**

కాసేపు పోటీ పరిక్షల ప్రిపరేషన్ వద్దను కుందాం! ప్లాన్‌బికి వెళదాము. అక్కడ ఒక చిన్నపాటి పరిశ్రమ పెట్టారనుకుందాం! డబ్బులు పెట్టాలా?!, సమయం వెచ్చించాలా?, రిస్క్ తీసుకోవాలా? ఇవేవీ ఒత్తిడిని ఇవ్వవా? చల్ల దనాన్ని ఇస్తాయా? లేదు కదా! అలానే పోటీ పరీక్షల్లో కామన్‌గా ఒత్తిడి ఉంటుంది. తట్టుకొనే టట్లు మైండ్ మ్యాపింగ్ చేసుకోవాలి. ఇందుకు కాసేపు గ్రూప్ డిస్కషన్స్, మరికాసేపు సంగీతం వినండి. అప్పుడప్పుడు సినిమాలు చూడడం, ఇష్టమయిన పనులు చేయడం ద్వారా ఒత్తిడిని మనం జయించవచ్చు. సరే, జాబ్ సాధనలో ఒత్తిడి ఉంటుంది, ఉంది. ఓకే. మరి రేపు జాబ్ కొట్టిన తర్వాత జీవితం బిందాస్ గా ఉంటుందా? ఏమీ ఉండదు. అపుడు ఉండే సమస్యలు అపుడు వస్తాయి. జీవితం ఎప్పుడూ ఊహల్లో ఊహించుకున్నట్లు ఉండదు. నేలమీదకి దిగి రావలసినదే. ఊహలు కొంతసేపు సుఖాన్ని, సంతోషాన్ని ఇవ్వవచ్చేమో కాని కలకాలం కాదు.

**ఇ) నోటిఫికేషన్స్‌లో ఇచ్చే ఉద్యోగాలు తక్కువ**

అవును. తక్కువే. ప్రభుత్వానికున్న డిమాండ్‌ని బట్టి బడ్జెట్‌ని బట్టి ఉద్యోగాలకి ప్రకటనలు వెలువ డుతుంటాయి. ఒక్కోసారి నిరుద్యోగుల డిమాండ్ లను బట్టి కూడా వేల సంఖ్యలో (డిఎస్సీ, కానిస్టేబుల్) ఉద్యోగాలకి ప్రకటనలు వెలువడు తుంటాయి. మనం చేయ వలసినది ఒక టైమ్ పిరియడ్ పెట్టుకొని ఆలోపు సర్కారీ కొలువు రాకపోతే ప్లాన్‌బికి వెళ్ళిపోవాలి. దీనిని ఆర్థికాం శాలు నిర్ణయిస్తాయి. ఒక ద్వారం మూసుకుపోతే, మరో ద్వారం తెరుచుకుంటుంది. పసిగట్టటమే మనం చేయవలసిన పని. అభ్యర్థులు లక్షల్లో ఉంటే, ఉద్యోగాలు వందల్లో ఉంటాయి. ఈ కఠోరసత్యం మనకు ముందే తెలుసు. కనుక దిగామా! ఒక జాబ్ సాధించి పక్కకి జరిగిపోవాలి. అంటే సీరియస్‌గా వర్క్ చేయాలి. అలా ఇలా కాదు. జాబులు వస్తాయి. మీ ప్రయత్నాలను కంటిన్యూ చేయవలసి ఉంది.

**ఎఫ్) రూరల్ / అర్బన్ :**


పోటీ పరీక్షల్లో జాబ్ సాధనలో పల్లె, పట్నం తేడా లేదు. ఈ రోజున పల్లె పట్నం తేడా ఎక్కడుంది? ఇంటర్‌నెట్ వచ్చిన తరువాత ఊరూ, వాడా ఏకం అయింది. మాగ్జిమమ్ సిగ్నల్స్ అన్ని చోట్లు ఉన్నాయి. రీచార్జ్ చేసుకోవడం, చదువు కోవటమే. వీడియోలు చూసుకోవటమే. నేడు ఇంటర్నెట్ గురువుగా మారింది. గుడి, బడి, పంచాయితీ, పొలం అని తేడా లేకుండా ఎక్కడైనా కూర్చొని క్లాస్ రూం వినొచ్చు. మొన్నటి తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 ఫలితాలలో చాలా మంది హైదరాబాద్ వరకు రానివారు కూడా ఉన్నారు. ఉన్న ఊళ్ళోనే కూర్చొని ఆన్‌లైన్ పాఠాలు వింటూ వారు జాబ్ సాధించారు.

పోటీ పరీక్షల ప్రిపరేషన్ అనేది సంతోష కరంగా చేయవలసిన ప్రక్రియ. ఇక్కడ తెలివి తేటలతో పాటు కష్టపడి విషయ అవగాహన కలిగిన వారికి విజయాలు సాధ్యం అవుతాయి. పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో సైడ్ ట్రాక్ పట్టకూడదు. ఇది కూడా మదిలో పెట్టుకోవాలి. ఉభయ తెలుగురాష్ట్రాల్లో ఇప్పుడున్న ప్రభుత్వాలు మళ్ళీ గెలవాలంటే జాబులు ఇచ్చి తీరవలసిన పరిస్థితి. ఎందుకంటే నిరు ద్యోగుల బలాన్ని ఈ రెండు ప్రభుత్వాలు పాలనచేపట్టే ముందు గ్రహించినాయి కాబట్టి.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## విద్య, ఉద్యోగ సమాచారం





**పోలీస్ శాఖలో ఏపీపీ పోస్టులు**

తెలంగాణ ప్రాసిక్యూషన్ విభాగంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకానికి తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక మండలి (టీజీపీఆర్‌బీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 118 పోస్టుల భర్తీకి ఈ ప్రకటన జారీ చేసింది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. మొత్తం పోస్టుల్లో మల్టీజోన్ 1లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో 38 పోస్టులు, బ్యాక్‌లాగ్ కింద 12 పోస్టులు ఉన్నాయి. మల్టీజోన్-2లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ లో 57 పోస్టులు, లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ లో 11 పోస్టులు ఉన్నాయి. రాత పరీక్ష ద్వారా భర్తీ చేస్తారు.

**ఏపీ విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖలో రాష్ట్ర ప్రభుత్వం 7300 ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకుంది.



ఈ నియామకాల్లో టెక్నికల్ కేడర్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్ - సివిల్, ఎలక్ట్రికల్, టెలికాం, ఐటీ, జూనియర్ ఇంజినీర్లు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్లు, ఓ అండ్ ఎం విభాగంలో జూనియర్ లైన్‌మెన్, ఎనర్జీ అసిస్టెంట్ పోస్టుల భర్తీ చేపట్టనున్నారు.

**ఇంజనీరింగ్ కాలేజీల్లో భారీగా మిగిలిన సీట్లు**

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి కన్వీనర్ కోటాలో ఏడాది దాదాపు 35,000 సీట్లు మిగిలిపోయాయి. విద్యార్థులు కూడా ఎక్కువగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు దక్కే బ్రాంచిల్లోనే చేరుతున్నారు. అందుకే సీఎస్సీ కు మాత్రమే డిమాండ్ ఉంది. మిగతా కోర్సులలో సీట్లన్నీ మిగిలి పోతున్నాయి. ఈఏపీసెట్‌లో రాష్ట్రంలో మొత్తం 1,84,248 మంది విద్యార్థులు అర్హత సాధించగా.. ఇందులో 1,29,012 మంది కన్వీనర్ కోటాలో చేరేం దుకు రిజిస్టర్ చేసుకున్నారు. అన్ని ప్రైవేటు వర్సిటీలు, ప్రభుత్వ యూనివర్సిటీలు, కాలేజీల్లో కలిపి కన్వీనర్ కోటా కింద 1,53,964 సీట్లు అందు బాటులో ఉన్నాయి. కౌన్సెలింగ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న అందరికీ సీట్లు కేటాయించినా.. దాదాపు 30 వేలకు పైగా మిగిలే అవకాశం ఉంది.

**ఐబీపీఎస్ పీఓ-2025 ప్రిలిమ్స్ ఆన్‌లైన్ పరీక్షలు..**

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (IBPS) ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) ప్రిలిమ్స్ 2025 రాత పరీక్షల అడ్మిట్ కార్డులను విడుదల చేసింది. అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్, రోల్ నంబర్, పాస్‌వర్డ్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి అడ్మిట్ కార్డులను పొందవచ్చు. ఆన్‌లైన్ విధానంలో రాత పరీక్షలు ఆగస్టు 17,23,24 తేదీల్లో దేశ వ్యాప్తంగా నిర్వహించనున్నారు.



# ఇండియన్‌పాలిటీ

# భారత రాజ్యాంగ ముఖ్య లక్షణాలు

**భారత రాజ్యాంగ ముఖ్య లక్షణాలు :**

**1. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం.
II. భారత రాజ్యాంగం 1950 జనవరి 26 తేదీన అమలులోకి వచ్చింది.
III. రాజ్యాంగం ప్రారంభంలో 395 ఆర్టికల్స్, 22 పార్టులు, 8 షెడ్యూళ్లు ఉన్నాయి.
IV. ప్రస్తుతం రాజ్యాంగంలో 450 ఆర్టికల్స్ మాత్రమే ఉన్నాయి.
1) I మరియు II 2) I, II, మరియు III
3) I, III మరియు IV
4) II,III మరియు IV
Ans : 2 I, II మరియు III
IV. తప్పు – ప్రస్తుతం భారత రాజ్యాంగంలో 470 ఆర్టికల్స్ ఉన్నాయి.

**2. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. భారత పార్లమెంటరీ వ్యవస్థ వెస్ట్ మినిస్టర్ మోడల్ ఆధారంగా రూపొందించబడింది.
II. పార్లమెంటరీ వ్యవస్థలో శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు విడివిడిగా పనిచేస్తాయి.
III. ఈ విధానాన్ని కేబినెట్ ప్రభుత్వం అని కూడా పిలుస్తారు.
IV. పార్లమెంటరీ పద్ధతిలో రాష్ట్రపతి వాస్తవ అధికారంతో వ్యవహరిస్తాడు.
1) I మరియు III
2) I, III మరియు IV
3) I, II మరియు IV
4) I, II, III మరియు IV
Ans: 1) II. తప్పు– పార్లమెంటరీ పద్ధతిలో శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు సమన్వయంతో పని చేస్తాయి, పూర్తిగా విడిగా కాకుండా.
IV. తప్పు – రాష్ట్రపతి నామమాత్ర ప్రధానాధికారి మాత్రమే, వాస్తవ అధికారాలు ప్రధానమంత్రి వద్ద ఉంటాయి.

**3. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. భారత రాజ్యాంగంలో ఏక పౌరసత్వం ఉంది.
II. గవర్నర్‌ను రాష్ట్ర ప్రజలే నేరుగా ఎన్నుకుంటారు.
III. భారత న్యాయవ్యవస్థ ఏకీకృత విధంగా ఉంటుంది.
IV. భారత రాజ్యాంగాన్ని K.C. వేర్ అర్థ–సమాఖ్య గా వర్ణించారు.
1) I, III మరియు IV
2) II, III మరియు IV
3) ×% మరియు %×××
4) I, II మరియు IV
Ans: 1) I, III మరియు IV
II. తప్పు – గవర్నర్‌ను రాష్ట్ర ప్రజలు ఎన్నుకోరు, ఆయనను రాష్ట్రపతి నియమిస్తాడు.

**4. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**


I. భారత రాజ్యాంగంలో ఏక పౌరసత్వం ఉంది.
II. భారతదేశ పౌరులు దేశంతో పాటు రాష్ట్రానికి కూడా పౌరులుగా పరిగణించబడతారు.
III. ఏక పౌరసత్వ విధానాన్ని బ్రిటన్ నుండి స్వీకరించాం.
IV. అమెరికాలో వ్యక్తి దేశానికి గానీ, నివాస రాష్ట్రానికి పౌరుడిగా పరిగణించబడడు.
1) I మరియు III
2) I, III మరియు IV
3) II, III మరియు IV
4) I, II మరియు IV
Ans: 1) I,III
II తప్పు – ఇది అమెరికాలో సాధ్యమవుతుంది కానీ భారత్‌లో కాదు భారత పౌరులు కేవలం దేశ పౌరులుగానే భారతీయులుగా పరిగణించబడతారు.
IV. తప్పు – అమెరికాలో వ్యక్తి దేశానికి మరియు నివాస రాష్ట్రానికి రెండు స్థాయిల పౌరసత్వం కలిగి ఉంటాడు.

**5. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. ప్రాథమిక హక్కులు భారత రాజ్యాంగంలోని భాగం III లో ఉన్నాయి.
II. మొత్తం ఆరు రకాల ప్రాథమిక హక్కులు ఉన్నాయి.
III రాజ్యాంగ పరిరక్షణ హక్కు Article 31లో పేర్కొనబడింది.
IV. ఆస్థి హక్కును 44వ రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించారు.
1) I,II మరియు IV
2) I మరియు III
3) II, III మరియు IV
4) I,II, III మరియు IV
Ans : 1) I, II మరియు IV
III. తప్పు – రాజ్యాంగ పరిరక్షణ హక్కు Article 32లో ఉంది, Article 31 కాదు.

**6. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. ప్రాథమిక విధులు స్వరణ్ సింగ్ కమిటీ సూచనల ఆధారంగా చేర్చబడ్డాయి.
II. 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 11వ ప్రాథమిక విధి చేర్చారు.
III. దేశభక్తిని ప్రోత్సహించటం కూడా ఒక ప్రాథమిక విధి.
IV. ప్రాథమిక విధులు మొదట నుండే రాజ్యాంగంలో భాగంగా ఉన్నాయి.
1) I,II మరియు III 2) II మరియు IV
3) I మరియు IV 4) అన్నీ సరైనవే
Ans : 1) I, II,III
IV. తప్పు – ప్రాథమిక విధులు ప్రారంభంలో రాజ్యాంగంలో లేవు, 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చబడ్డాయి.




**7. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి:**

I. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగంలోని %×ు% భాగంలో 36 నుండి 51 వరకు ఉన్నాయి.
II. వీటికి న్యాయస్థాన రక్షణ ఉంది.
III. సమసమాజ స్థాపన కోసం వీటిని రాజ్యాంగంలో పొందుపరిచారు.
IV. ఆదేశిక సూత్రాలను ముఖ్యంగా 3 రకాలుగా విభజించారు.
1) I,III మరియు IV 2) II మరియు III
3) I మరియు II 4) అన్నీ సరైనవే
Ans: a) I, III మరియు IV
II. తప్పు – వీటికి న్యాయస్థాన రక్షణ లేదు, అంటే కోర్టులో అమలుకు దావా వేయలేరు.

**8. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి:**

I. భారత రాజ్యాంగం 18 సంవత్సరాల పైబడిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పిస్తుంది.
II. ఓటు హక్కు సంపద ఆధారంగా మాత్రమే కల్పించబడుతుంది.
III. ఓటు హక్కు ప్రజల చేతిలో ప్రభుత్వాన్ని మార్చగల శక్తివంతమైన సాధనం.
IV. 61వ రాజ్యాంగ సవరణ 1999లో జరిగింది.
1) I మరియు III
2) I, III మరియు IV
3) II మరియు IV 4) అన్నీ సరైనవే
Ans: 1) I మరియు III
II. తప్పు – సంపద ఆధారంగా కాకుండా, సమానంగా అందరికీ ఓటు హక్కు ఉంది.
IV. తప్పు – 61వ రాజ్యాంగ సవరణ 1988–89లో జరిగింది, 1999లో కాదు.

**9. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి:**

I. భారత రాజ్యాంగం స్వతంత్ర న్యాయవ్యవస్థను ఏర్పాటు చేసింది.
II. న్యాయవ్యవస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నియంత్రించదు.
III. సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదాలను పరిష్కరిస్తుంది.
IV. న్యాయవ్యవస్థ రాజ్యాంగాన్ని పరిరక్షించదు.
1) I మరియు III 2) II మరియు IV
3) I, II మరియు III 4) అన్నీ తప్పులు
Ans: 1) I మరియు III
II తప్పు – న్యాయవ్యవస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రాజ్యాంగ పరంగా నియంత్రిస్తుంది.
IV. తప్పు – న్యాయవ్యవస్థ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుంది.

**10. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి:**

I. లౌకిక రాజ్యంలో మతాలకు సంబంధించి పౌరులకు స్వేచ్ఛ ఉంది.
II. భారత రాజ్యాంగంలో లౌకికత ప్రాథమిక నిర్మాణ అంశంగా పరిగణించబడుతుంది.
III. భారత రాజ్యాంగంలో లౌకిక పదం 44వ సవరణ ద్వారా చేర్చబడింది.
IV. భారత రాజ్యాంగం అన్ని మతాల పట్ల సమభావం కలిగి ఉంటుంది.
1) I మరియు II 2) I, II మరియు IV
3) II, III మరియు IV
4) I,II, III మరియు IV
Ans: 2) I, II మరియు IV
III తప్పు –లౌకిక– అనే పదం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 1976లో చేర్చబడింది, 44వ సవరణ కాదు.

**11. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి:**

I. భారత రాజ్యాంగం దేశాన్ని రాష్ట్రాల యూనియన్‌గా ప్రకటిస్తుంది.
II. అధికార విభజన కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య మూడురకాల జాబితాల ద్వారా జరిగింది.
III. రాష్ట్ర జాబితాలోప్రస్తుతం 99 అంశాలు ఉన్నాయి.
IV. ఉమ్మడి జాబితాలో కేంద్రం మరియు రాష్ట్రాలు రెండూ చట్టాలు చేయవచ్చు.
1) I మరియు II 2) I, II మరియు IV
3) II, III మరియు IV
4) I, III మరియు IV
Ans: 2) I, II మరియు IV
III తప్పు – రాష్ట్ర జాబితాలో 59 అంశాలు ఉన్నాయి, 99 కాదు. కేంద్ర జాబితా: 99 అంశాలు, ఉమ్మడి జాబితా: 52 అంశాలు

**12. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి:**

I. భారత పార్లమెంట్‌కి రెండు సభలు ఉన్నాయి %–% లోక్ సభ మరియు రాజ్య సభ.
II. లోక్ సభను దిగువ సభగా, రాజ్య సభను ఎగువ సభగా పిలుస్తారు.
III. భారత రాజ్యాంగం ఏక సభా విధానాన్ని అనుసరిస్తుంది.
IV. ప్రస్తుతం భారతదేశంలో 6 రాష్ట్రాలు రెండు సభలతో కూడిన శాసన వ్యవస్థను కలిగి ఉన్నాయి.
1) I మరియు II 2) I, II మరియు IV
3) I, III మరియు IV
4) II, III మరియు IV
సమాధానం: 2) I, II మరియు IV
III తప్పు – భారత రాజ్యాంగం ద్వి సభా విధానాన్ని అనుసరిస్తుంది, ఏక సభా విధానాన్ని కాదు. పార్లమెంట్‌లో రెండు సభలు ఉంటాయి.

**13. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి:**

I. జాతీయ అత్యవసర స్థితి ఆర్టికల్ 352 ప్రకారం విధించబడుతుంది.
II. రాష్ట్రపతిపాలన ఆర్టికల్ 356 ప్రకారం విధించబడుతుంది.
III. ఆర్థిక అత్యవసర స్థితి ఆర్టికల్ 360 ప్రకారం విధించబడుతుంది.
IV. గవర్నర్ రాష్ట్రపతిపాలనను విధించగలడు.
1) I మరియు III
2) I, II మరియు III
3) II, III మరియు IV
4) I, II, III మరియు IV
Ans: 2) I, II మరియు III
I తప్పు – గవర్నర్ స్వయంగా రాష్ట్రపతిపాలనను విధించలేడు. రాష్ట్రంలో రాజ్యాంగ పరమైన పరాజయం ఏర్పడినప్పుడు రాష్ట్రపతికి నివేదిక పంపించి, రాష్ట్రపతే ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతిపాలన విధిస్తారు.

**14. కింది వాక్యాలలో సరైనవి ఎంచుకోండి:**

I. ఎన్నికల సంఘం ఒక రాజ్యాంగ సంస్థగా పరిగణించబడుతుంది.
II. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ దేశ ఆర్థిక లావాదేవీలపై తనిఖీ చేసే అధికారం కలిగి ఉంటాడు.
III. యూపీఎస్సీ నియామకాలు మరియు పదవీకాలం విషయాలను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయిస్తాయి.
IV. స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఆయా రాష్ట్రాలకు చెందిన నియామక సంస్థలు.
1) I,II మరియు IV
2) I, III మరియు IV
3) II, III మరియు IV
4) I, II, III మరియు IV
Ans: 1) I, II మరియు IV
III తప్పు – యూపీఎస్సీ ఒక కేంద్ర స్థాయి రాజ్యాంగ సంస్థ. దాని నియామకాలు, విధులు,పదవీకాలం తదితర అంశాలు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 315–323 ప్రకారం కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది, రాష్ట్ర ప్రభుత్వాలు కాదు.

సత్య ఇర్గదిండ్ల
SATYA SIR APP
9177323403



# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి....)

**విక్లీ - వలస ప్రభావం :**

వలసలను ప్రోత్సహించే / ప్రభావితం చేసే అంశాలు. అంటే వలస వెళ్ళాలనే ఆలోచన, దృక్పథం ఎలా ఏర్పడుతుంది. వలసలను ఏవి ప్రేరేపిస్తాయి (అనే అంశంపై), గమ్యస్థలం ఎంపిక ఎలా నిర్ణయమవుతుంది? అనే అంశంపై మొదటి విక్లీ అనే ఆర్థికవేత్త క్రింది కారకాలను సూచించారు.

- ❍ నగరానికి దగ్గరగా ఉండటం.
- ❍ గమ్యస్థానంలో ఆదుకునే బంధువులు, స్నేహితులు ఉండటం.
- ❍ అధిక ఉపాధి అవకాశాలు ఉండటం.
- ❍ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండటం.
- ❍ అధిక వేతనాలు, అధిక ఆదాయం, అధిక జీవన ప్రమాణ స్థాయి.
- ❍ వివిధ సమూహాలు, సంస్కృతుల మధ్య సారుప్యత దళారి వ్యవస్థ మొ॥నవి వలసలను ప్రభావితం చేస్తాయి.

**వలస - కారణాలు :**

ప్రజలు వలస పోవటానికి గల కారణాలను స్థూలంగా రెండు విధాలుగా సూచించవచ్చు.

1. ఆర్థిక కారణాలు 2. ఆర్థికేతర కారణాలు.

**1. ఆర్థిక కారణాలు :**

- ❍ ప్రజల గమనానికి గల కారణాలలో ప్రధానమైనది ఆర్థిక కారకాలు.
- ❍ వలసలలో అధిక శాతం ఆర్థిక అవకాశాల వల్లే ఉత్తేజితులవుతారు.
- ❍ ఆర్థిక వనరులు, తలసరి ఆదాయం, ఉపాధి అవకాశాలు మొదలగు వాటిలో వైవిధ్యం ఉండటం వలన తక్కువ ఆదాయం, వృద్ధి గల ప్రాంతాల నుండి అధిక ఆదాయం , వృద్ధి గల ప్రాంతాలకు వలస పోతారు.
- ❍ ఎన్ఎస్ఎస్ఓ 2020-21 ప్రకారం వలస వెళ్ళే పురుషులలో 38.7% గ్రామీణ ప్రాంతాల నుండి, 56.1% పట్టణ ప్రాంతాల నుండి వలస ఉన్నారు.
- ❍ ఒక దేశ వృద్ధి రేటు వలసలను ప్రభావితం చేసే ఆర్థిక కారకాలకో ముఖ్యమైనదిగా చెప్పుకోవచ్చు. వెనుకబడిన / అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు / రాష్ట్రాలనుండి అభివృద్ధి చెందిన ప్రాంతాలు / రాష్ట్రాలకు వలస పోతారు.
- ❍ దేశీయంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వలసలను ప్రభావితం చేసే ఆర్థిక కారకాలలో పారిశ్రామికీకరణ ముఖ్యమైనది.
- ❍ దేశీయంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వలసను ప్రభావితం చేసే ఆర్థిక కారకాలలో పారిశ్రామికీకరణ ముఖ్యమైనది. ఎక్కడైతే పరిశ్రమల స్థాపన విస్తరణ, అభివృద్ధి జరిగితే అక్కడ ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఫలితంగా వెనుకబడిన ప్రాంతాల నుండి పారిశ్రామిక ప్రాంతాలకు వలస పోతారు.

**2. ఆర్థికేతర కారణాలు :**

వలసలకు ఆర్థిక కారణాలే కాకుండా భౌగోళిక, జనాభా, సాంఘిక, సాంస్కృతిక, రాజకీయం వంటి ఆర్థికేతర కారణాలు కూడా ఉన్నాయి.

- ❍ జనాభా సంబంధ కారణాలు : వలసలకు జనాభా కూడా ఒక కారణంగా చెప్పవచ్చు.
- ❍ జనాభా పెరుగుదల, జనాభా వృద్ధిరేటు వలసలను ప్రభావితం చేస్తాయి.
- ❍ అధిక జనాభా, జనాభా వృద్ధిరేటు అధికంగా గల దేశాల ప్రజలు ఇతర దేశాలకు తమ జీవనోపాధికోసం వలస పోతారు.
- ❍ జనాభా వలస అనేది అంతర్గత వలసపైన కంటే అంతర్జాతీయ వలసపై కొంత ప్రతికూల ప్రభావం ఏర్పడుతుంది.
- ❍ ముఖ్యంగా ఉన్నత విద్యావంతులు, అధిక నైపుణ్యం గలవారు ఇతర దేశాలకు వలస పోతే దాని ప్రభావం దేశాభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతుంది.
- ❍ ఉదా. : భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్, చైనా దేశాల నుండి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, జర్మనీ దేశాలకు వలస పోతుంటారు.

**సాంఘిక మరియు సాంస్కృతిక కారణాలు :**

- ❍ జాతీయ, అంతర్జాతీయ వలసలలో సాంఘిక, సాంస్కృతిక కారకాలు కీలక పాత్ర వహిస్తాయి.

ఉదా. : విద్య, వివాహం, ఉమ్మడి కుటుంబం, కులం, మతం, జాతి మొదలైనవి.

- ❍ గ్రామాలలో కులపరమైన సంఘర్షణలు, ముఖ్యంగా బలహీన వర్గాలకు చెందిన వారు నగరాలకు వలస పోతున్నారు.
- ❍ కుల, మత సంఘర్షణలు జాతీయంగానే కాకుండా అంతర్జాతీయంగా ఘర్షణలు, హింసాకాండ ఏర్పడి వలసలు జరుగుతున్నాయి.

ఉదా. : జాతీయంగా గుజరాత్ అల్లర్లు, అంతర్జాతీయంగా దేశ విభజన సందర్భం.

**రాజకీయ కారణాలు :**

- ❍ రాజకీయ పరిస్థితులు కూడా వలస విధానంలో ప్రధాన పాత్ర వహిస్తాయి.
- ❍ రాజకీయ పరిస్థితులు తమకు అనుకూలంగా లేనపుడు రాజకీయ నాయకులు తమ నివాస ప్రాంతాల నుండి ఇతర ప్రాంతాలకు, జిల్లాలకు, పట్టణాలకు, నగరాలకు, రాష్ట్రాలకు, దేశాలకు వలస పోతారు.

**వలస - పర్యవసానాలు :**


- ❍ వలస - సామాజిక వ్యవస్థలు పరస్పరం ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉంటాయి.
- ❍ కులం, మతం, స్నేహం, బంధుత్వం, నివాసం, విద్యాస్థాయి మొదలగు సామాజిక కారకాలు వలసలను ప్రభావితం చేస్తాయి.
- ❍ అదే విధంగా వలస కూడా సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, విలువలను, జనాభా పంపిణీని ప్రభావితం చేస్తుంది.

**గ్రామీణ-నగర వలస.** ఈనాడు ప్రపంచవ్యాప్తంగా నగరాల్లో జనాభా రద్దీ, మురికివాడలు, పరిసరాల కాలుష్యం, జాతి, భాష, మత సంఘర్షణల వంటి అనేక సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమస్యలకు దారితీస్తుంది.

- ❍ వలస ప్రభావానికి వలసపోయే వారే కాక వలసతో సంబంధం లేకుండా మూలస్థలం, గమ్యస్థలాల్లో నివసించే వారు కూడా గురవుతున్నారు.

**వలస-ప్రయోజనాలు - నష్టాలు**

- ❍ సాధారణంగా వలస అంటే ప్రజలు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలివెళ్ళటం అని చెప్పవచ్చు.
- ❍ అర్థ శాస్త్రము దృష్ట్యా వలస అంటే ఒక వ్యక్తి లేదా కొంతమంది వ్యక్తుల సమూహం తమ నివాసాన్ని మార్చటాన్ని వలస అంటారు.
- ❍ ఆర్థిక వ్యవస్థలో ఆర్థికాభివృద్ధి జరిగినపుడు వలసలు అనేవి సామాన్యంగా కొనసాగుతుంది.
- ❍ వలసలు అనేవి ప్రజలు తమ జీవనోపాధి కోసం, స్థానికంగా, జిల్లా స్థాయిలో, ప్రాంతీయ స్థాయిలో, దేశీయంగా, అంతర్జాతీయంగా కూడా జరుగుతాయి.




## వలస - పర్యవసానాలు

- ❍ వలసలకు ప్రధానంగా ప్రజలు తమ జీవనోపాధికోసం, ఆదాయ వనరులను జీవన ప్రమాణాన్ని పెంచుకోవటానికి మొదలగు ఆర్థిక కారణాలే కాకుండా ఆర్థికేతర కారణాల వలన కూడా అంటే భౌగోళిక కారణాలు, జనాభా ఒత్తిడి, సాంఘిక, సాంస్కృతిక కారణాలు మరియు రాజకీయ కారణాల వలన కూడా వలసలు జరుగుతాయి.

**వలస ప్రయోజనాలు (అడ్వాన్టేజ్ ఆఫ్ మైగ్రేషన్) :**

- ❍ ప్రజలు/శ్రామికులు/కార్మికులు తమ స్థిర నివాస ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళినపుడు కలిగే ఫలితాలను అనుకూల, ప్రతికూల ఫలితాలుగా విభజించి వివరించవచ్చు.

**1. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి :**

గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వలసపోవటం వలన తక్కువ వేతనాలకు శ్రమ/శ్రామికులు లభిస్తారు. ఫలితంగా నూతన పరిశ్రమల స్థాపనకు సానుకూల పరిస్థితి ఏర్పడి పరిశ్రమల స్థాపన విస్తృతమౌతుంది. ఫలితంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

**2. జీవన ప్రమాణం మెరుగవుతుంది.**

గ్రామీణ ప్రాంతాలలో శ్రామికులకు అల్ప వేతనాలు, అల్ప ఆదాయం, అల్ప జీవన ప్రమాణం ఉంటుంది. పట్టణాలు/నగరాలలో శ్రామికులకు అధిక వేతనాలు, అధిక ఆదాయం, తద్వారా కొనుగోలు శక్తి, వినియోగ స్థాయి పెరిగి శ్రామికుల సామర్థ్యం పెరిగి జీవన ప్రమాణ స్థాయి కూడా పెరుగుతుంది.

**3. వ్యవసాయ రంగంపై ఒత్తిడి తగ్గుతుంది / ప్రచ్ఛన్న నిరుద్యోగిత తగ్గుతుంది.**

జనాభాలో అధికశాతం వ్యవసాయ రంగంపై ఆధారపడుతున్నారు. ఫలితంగా వ్యవసాయ రంగంపై ఒత్తిడి పెరిగి ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఏర్పడు తుంది. ఈ ప్రచ్ఛన్న నిరుద్యోగులు పట్టణాలకు/ నగరాలకు వలస వెళ్ళినట్లయితే వ్యవసాయంపై ఒత్తిడి తగ్గి లాభసాటి వ్యవసాయంగా మారుతుంది. ఫలితంగా ప్రచ్ఛన్న నిరుద్యోగిత కూడా తగ్గుతుంది.

**4. పరిశ్రమల నిర్వహణ సమర్థవంతంగా ఉంటుంది :**

గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వలస రావడం వలన కార్మికులు వారికి అప్పగించిన పనిని సమర్థవంతంగా చేయడం వలన పరిశ్రమలలో ఉత్పత్తి పెరుగుతుంది.

**5. శ్రామికులలో చైతన్యం :**

వలస కార్మికులు పారిశ్రామిక రంగంలో సంఘటిత శక్తిగా రూపొందుతారు. అంతేకాక వీరికి ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం పెరుగుతుంది కూడా.

**6. సంస్కృతి విస్తరణ :**

వలసల వలన ఒక ప్రాంతంలోని సంస్కృతి మరొక ప్రాంతంలోకి విస్తరించడం జరుగుతుంది. అంతే కాకుండా విభిన్న సంస్కృతుల వ్యక్తుల మధ్య కలయికను అంటే మిశ్రమ సంస్కృతి ఏర్పడి సానుకూల సహకారాన్ని కలిగిస్తుంది.

**7. కులమత భేదాలు తగ్గును :**

వలసలు అనేవి వివిధ కులాలు, మతాలతో సంబంధం లేకుండా జరుగుతుంది. కావున గమ్యస్థానంలో వలసదారులు కులమత వర్గ భేదాలు లేకుండా సభ్యత, సంస్కారంతో, సహకారంతో తమ విధులు నిర్వహిస్తారు.

**8. సామాజిక సౌకర్యాల పెరుగుదల :**

వలసదారుల పునరావాసం / గమ్యస్థానంలో సామాజిక సౌకర్యాలు మెరుగుపరచబడతాయి. ఫలితంగా వలసదారుల స్థితిగతులు మెరుగుపడతాయి.

**9. మూలధనం ప్రవాహం :**

జాతీయంగా గానే/ అంతర్గత వలసలే కాకుండా ముఖ్యంగా అంతర్జాతీయ వలసల ద్వారా కూడా మూలధన ప్రవాహం జరిగి ఆర్థికవ్యవస్థ మెరుగుదలకు దోహదం చేస్తుంది.

- ❍ వలసల వలన పట్టణీకరణ, నగరీకరణ జరుగును.
- ❍ వలసల వలన తక్కువ వేతనాలకు ఎక్కువ శ్రామికులు లభించడం వలన అటు పారిశ్రామిక రంగం ఇటు సేవారంగం కూడా వృద్ధి చెందును.

**వలస - నష్టాలు (డిజడ్వాంటేజెస్ ఆఫ్ మైగ్రేషన్) :**

- ❍ శ్రామికులు వివిధ ప్రాంతాల నుండి పట్టణాలకు / నగరాలకు తరలిపోవడం వలన కొన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని లోపాలు/ప్రతికూల ఫలితాలు కూడా ఉన్నాయి.
- ❍ ప్రతికూల వాతావరణం : కార్మికులు గ్రామాల నుండి పట్టణాలకు వలసపోవటం వలన, గ్రామీణ వాతావరణం పట్టణ వాతావరణానికి పూర్తి భిన్నంగా ఉంటుంది. అటువంటి భిన్న వాతావరణానికి అలవాటు పడలేక అనేక ఇబ్బందులు (క్రమశిక్షణ, భాష, ఆచార వ్యవహారాలు, అలవాట్లు) ఎదుర్కొనవలసి ఉంటుంది.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

UGC NET
APPSC/ TSPSC DL,JL
Exams Special

# తెలుగు మాండలిక విజ్ఞానం

## సాధన ప్రశ్నలు

**1. క్రిందివాటిని జతపర్చండి**

1. పూర్వమండలం — అ. ఉభయ గోదావరి జిల్లాలు, గుంటూరు - కృష్ణా జిల్లాలు
2. దక్షిణమండలం — ఆ. కళింగదేశం, శ్రీకాకుళం, విశాఖపట్నం - విజయనగరం
3. ఉత్తరమండలం — ఇ. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు
4. మధ్యమండలం — ఈ. తెలంగాణ, మహబూబ్ నగర్

1) 1-ఆ, 2-ఇ, 3-అ, 4-ఈ
2) 1-ఆ, 2-ఈ, 3-ఇ, 4-అ
3) 1-ఆ, 2-ఇ, 3-ఈ, 4-అ
4) 1-ఆ, 2-ఈ, 3-అ, 4-ఇ

**2. జీవద్భాషకు మార్పు సహజం. ఈ మార్పు వల్ల భాషలో ఇవి ఏర్పడతాయి**

1. బహురూపత  2. ఏకరూపత
3. వైవిధ్యం  4. దీర్ఘ సమాసాలు

1) 1, 2  2) 1, 3
3) 1, 4  4) 2, 3

**3. "చెమ్మా, లైటుగొట్టడం" అనే పదాలు ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఎక్కువగా వాడుతుంటారు**

1) కళింగ దేశం  2) రాయలసీమ
3) గోదావరి ప్రాంతం  4) తెలంగాణ

**4. క్రిందివాటిలో అసత్యప్రవచనంను గుర్తించండి.**

1) దుబ్బనేల అనే పదం తెలంగాణ మాండలిక పదం
2) దుబ్బనేలనే రాయలసీమలో తువ్వనేల అంటారు
3) దుబ్బనేలను మధ్యమండలంలో కూడా తువ్వనేల అంటారు
4) మోట ను కళింగ మండలంలో 'కపిల' అంటారు

**5. 'తూము' ను ఏ మండలంలో 'మదుం' అంటారు**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**6. నాగలిని 'మడక' అని ఏ మండలంలో అంటారు**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**7. మేడిని 'పాలె' అని ఏ మండలంలో అంటారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**8. కర్రును 'నక్కు' అని ఏ మండలంలో అంటారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**9. మేడిని 'మేడితోక' అని ఏ మండలంలో వ్యవహరిస్తారు?**


1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**10. క్రిందివాటిలో సరైనవాక్యాన్ని గుర్తించండి**

1) ఏటికర్ర అనునది పూర్వ మాండలిక వ్యవహారం కాగా మధ్య మండలంలో దీన్ని ఏడికర్ర అంటారు
2) ఉత్తరమండలంలో ఏటికర్రను ఏటికోల అనికూడా వ్యవహరిస్తారు.
3) ఏటికర్రను దక్షిణ మండలంలో నగ/నొగ అంటారు.
4) పైవన్నీ సరైనవే

**11. గోంగూరను 'గోగాకు' అని ఏమండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం




**12. గోంగూరను 'పుంటికూర' అని ఏమండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**13. పేడను 'పెండ' అని ఏ మండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**14. చక్రంను 'గిర్ర' అని ఏ మండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**15. చక్రంను 'ఉండ' అని ఏ మండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**16. సొరకాయను 'ఆనపకాయ' అని ఏమండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**17. రాగిని "తమిదే" అని ఏమండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) 2 , 3

**18. రాగిని 'చోలు' అని ఏ మండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**19. చక్రంను 'ఉండ' అని ఏమండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**20. సజ్జలు ను 'గంటె' అని ఏ మాండలికంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**21. వ్యవసాయంలో కలుపుమొక్కలను 'గాబు' అని ఏ మాండలికంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**22. 'తుకం' అన్న మాండలిక పదానికున్న అర్థం ఏమిటి?**

1) ఆకు  2) నారు
3) పైరు  4) కలుపు

**23. 'తొగరుపప్పు' అనగా**

1) మినప పప్పు  2) కంది పప్పు
3) పెసర పప్పు  4) చనగ పప్పు

**24. 'తుకం' అనునది ఏ మాండలికపదం?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**25. 'బుగత' అనే పదం ఈ మాండలిక పదం?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**26. భాషా వ్యవహారాల్లో తక్కువస్థాయిలో ఉన్నవారి మాండలిక భాష?**

1) పూర్వమాండలికం
2) న్యూన ప్రామాణిక మాండలికం
3) వర్గ మాండలికం
4) శిష్ట వ్యవహార మాండలికం

**27. వృత్తిపదకోశాలకు సంపాదకత్వం వహించినవారు ఎవరు?**

1) భద్రిరాజు కృష్ణమూర్తి
2) పోరంకి దక్షిణామూర్తి
3) లంకసాని చక్రధరరావు
4) చిలుకూరి నారాయణరావు

**28. మాండలికాలు ఏర్పడడానికి కారణం?**

1) ప్రజలమధ్య వ్యవహారం సన్నగిల్లడం
2) రాజకీయ సరిహద్దులు వల్ల
3) నైసర్గిక సీమలు వల్ల
4) పైవన్నీ సరైనవే

**29. ప్రాచీన కవులు రాసిన రచనల్లో వచ్చిన మాటలకు అర్థ నిరూపణకు సాధన మార్గం**

1) సాహిత్య అధ్యయనం
2) మాండలిక పద పరిశోధన
3) పుస్తక సేకరణ
4) సాహిత్య శోధన

**30. ఒక్కొక్క వ్యక్తికుండే ప్రత్యేకమైన భాషోచ్చారణకు గల పేరు?**

1) వర్గ మాండలికం
2) కుల మాండలికం
3) వైయుక్తిక మాండలికం
4) శిష్ట మాండలికం

**31. ఉగ్గాని, బేడ, బీగం వంటి పదాలు ఈ భాష నుండి వచ్చాయి**

1) హిందీ  2) ఉర్దూ
3) కన్నడ  4) ప్రాకృతం

**32. కన్నడ భాషా ప్రభావం గల మాండలికం**

1) పూర్వమాండలికం  2) దక్షిణ మాండలికం
3) ఉత్తర మాండలికం  4) మధ్య మాండలికం

**33. కళింగాంధ్ర భాషామాండలికంపై అధికప్రభావం గల భాష**

1) ఉర్దూ  2) ఒరియా
3) మరాఠీ  4) కన్నడం

**34. అల్లక్కడ, ఇల్లిక్కడ వంటి పదాలు కనిపించే మండలం ఏది?**

1) మధ్య మండలం
2) పూర్వ మండలం  3) ఉత్తర మండలం
4) దక్షిణ మండలం

**35. వచ్చాడు, ఇచ్చాడు, కొట్టాడు వంటి పదాలు కనబడే మాండలికం ఏది?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1)3 | 2)2 | 3)4 | 4)4 | 5)1 |
| 6)4 | 7)3 | 8)1 | 9)4 | 10)4 |
| 11)4 | 12)3 | 13)3 | 14)3 | 15)1 |
| 16)1 | 17)4 | 18)1 | 19)1 | 20)1 |
| 21)1 | 22)2 | 23)2 | 24)4 | 25)1 |
| 26)2 | 27)1 | | | |
| 28)4 | 29)2 | | | |
| 30)3 | 31)3 | | | |
| 32)2 | 33)2 | | | |
| 34)2 | 35)2 | | | |



నుమన్ సేపాన, M.A,B.Ed
విషయ నిపుణులు
శ్రీకాకుళం జిల్లా

### సామాన్య భాషావిజ్ఞానం: సిలబస్: (UGC NET)

- భాష: స్వభావం, ఉత్పత్తి వాదాలు, భాషా శాస్త్రం దాని వికాసం, ప్రాచ్య పాశ్చాత్య దేశాలలో భాషా విషయక కృషి, భాషాశాస్త్ర వివిధ అధ్యయన పద్ధతులు
- భాషల వర్గీకరణ: భౌగోళిక, జన్యాత్మక, రూపాశ్రిత వర్గీకరణలు-ప్రపంచ భాషలలో ముఖ్య కుటుంబాలు.
- ధ్వని విజ్ఞానం: అధ్యాయన విధానాలు-ఉచ్చారణ, శ్రవణ, ధ్వని తరంగాలు, ఉచ్చారణావయవాలు-భాషా ధ్వనుల వర్గీకరణ-ధ్వన్యాత్మక లిపి-అంతర్జాతీయ ధ్వని శాస్త్రజ్ఞుల సంఘం వారి లిపి (IPA)
- వర్ణవిజ్ఞానం: ధ్వని-వర్ణభేదం, వర్ణ నిర్ణయ విధానం-వర్ణ నిర్వచనం-ఉచ్చారణ విధానం-స్థానకరణ ప్రయత్నాలు.
- పదాంశ విజ్ఞానం: పదనిర్మాణం-పదం, పదాంశం, సపదాంశం వీటి నిర్వచనాలు, భేదాలు, వాటిని గుర్తించే విధానం, పరిసరానుగుణంగా అర్థకాలలో కలిగే మార్పులు-వివిధ అర్థకాలు
- వాక్య విజ్ఞానం: వాక్యనిర్మాణం, పద నిర్మాణ-వాక్యనిర్మాణాల సంబంధం, వాటి పరిది, వాక్యనిర్మాణ రీతులు-ఆధునిక వాక్యనిర్మాణాలు-భేదాలు.
- ధ్వని పరిణామం: ధ్వని పరిణామం-కారణాలు, రీతులు, ధ్వని సూత్రాలు-పరిమితులు.
- అర్థపరిణామం: కారణాలు, రీతులు.
- తులనాత్మక అధ్యయనం: భాషల తులనాత్మక పద్ధతి-మూలభాషా పునర్నిర్మాణం, తులనాత్మక అధ్యాయ నానికి దోహదడం చేసే అంశాలు, పరిధి-అంతరంగిక పునర్నిర్మాణం.
- ప్రాతిదేయ విజ్ఞానం: భాషల ఆదాన ప్రదానాల ప్రక్రియ-ఆదాన ప్రదాన రీతులు-కారణాలు-భౌగోళిక సాంస్కృతిక సాన్నిహిత్య కారణాలు.
- మాండలిక విజ్ఞానం: మాండలికం అంటే ఏమిటి?, మాండలికాలు ఏర్పడటానికి హేతువులు, పరిధులు, మాండలిక భౌమిక శాస్త్రం, మాండలిక పదసేకరణ పద్ధతులు, భాషా ప్రామాణికీకరణ సమస్యలు

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING ANALOGY

(continued from last week...)

**9Q) Money: Transaction**
A) Life: Death
B) Water: Drink
D) Ideas: Exchange
C) Language: Conversation
E) None of these
Solution : C
Explanation- We transact with money and converse in a language

**10Q) Hitler: Germany**
A) Shakespeare: England
B) Boris Yeltsin: Russia
C) Tulsidas: India
D) Mussolini: Italy
E) None of these
Solution: D
Explanation- Hitler was a tyrant belonging to Germany, likewise Mussolini was a tyrant belonging to Italy

**11Q) Water: Tip**
A) Student: Marks
B) Worker: Bonus
C) Employee: Wages
D) Clerk: Bribe
E) None of these
Solution: B
Explanation- Second is the additional money given to the first for good service

**12Q) Visitor: Welcome**
A) Beggar: Hungry
B) Worship: God
C) Criminal: Prosecute
B) Warrior: Conquer
E) None of these
Solution: C
Explanation- A visitor is given a welcome and a criminal is prosecuted

**13Q) Sale: Purchase**
A) Give: Receive
B) Shop: Market
C) Cash: Credit
D) Profit: Loss
E) None of these
Solution: A
Explanation- Sale corresponds to giving and purchase corresponds to receiving

**14Q) Thermometer: Temperature**
A) Length: Breadth
B) Millimeter: Scale
D) Cardiograph: Heart rate
C) Solar Energy: Sun
E) None of these
Solution: C
Explanation- First is the instrument to be measured the second

**15Q. Select the related word from the given alternatives. Good : Bad : : Roof** : ?
(A) Window (B) Walls
(C) Pillars (D) Floor
Solution: (D) Floor
Explanation:"Good" is the opposite of "Bad." Similarly, "Roof" and "Floor" are opposites in terms of vertical positioning in a structure.

16Q. Direction: In each of the following questions, select the related word from the given alternatives.
Novelty : Oldness : : Newness : ?
A.Model (B) Antiquity
(C) Discovery (D) Culture
Solution: (B) Antiquity
Explanation:"Novelty" is the opposite of "Oldness," just as "Newness" is the opposite of "Antiquity."

**Q17. Direction: In each of the following questions, select the related word from the given alternatives.**
Editor : Newspaper : : ___ : ___
(A).Table : Carpenter
(B)Journal : Journalist
(C)Author : Novel
(D)Blacksmith : Furnace
Solution: (B) Journal : Journalist
Explanation: An editor works for a newspaper, and a journalist works for a journal. This is a profession-employer relationship.

Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli



# క్వాంటం టెక్నాలజీతో కొత్త శకానికి శ్రీకారం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్వాంటం టెక్నాలజీ అనే విజ్ఞాన విప్లవానికి నాంది పలికింది. ఐబియం, ఎల్ & టి, మైక్రోసాఫ్ట్ వంటి అగ్రశ్రేణి అంతర్జాతీయ టెక్ దిగ్గజాలతో ఒప్పందాలు కుదుర్చుకుని, ప్రపంచ స్థాయి క్వాంటం టెక్నాలజీ కేంద్రాన్ని రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు.

**చరిత్ర ఏం చెబుతోంది:**

ఉమ్మడి రాష్ట్ర కాలంలో ఇదే ప్రభుత్వం హైటెక్ సిటీని హైదరాబాద్‌లో నెలకొల్పి, ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఆ నిర్ణయం వల్లే నేడు హైదరాబాద్, దేశంలోని అగ్ర టెక్ హబ్‌గా బెంగళూరుతో సమానంగా నిలిచి, ఎంతో మంది యువతకు అద్భుత ఉపాధిని అందిస్తున్నది. ఆ అనుభవంతోనే, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ రూపంలో కొత్త శకానికి శ్రీకారం చుడుతూ ప్రణాళికను నిర్మిస్తుంది.

**క్వాంటమ్ అంటే :**

క్వాంటమ్ అంటే చాలా చాలా చిన్న స్థాయి, అంటే కంటికి కనబడని అణువులు, పరమాణువుల స్థాయి. టెక్నాలజీ అంటే, శాస్త్రాన్ని ఉపయోగించి మన జీవితానికి ఉపయోగకరమైన యంత్రాలు, పరికరాలు మొదలైనవి తయారు చేయడం.

**క్లుప్తంగా, క్వాంటమ్ టెక్నాలజీ అంటే,**

మన కంటికి కనిపించని చిన్న కణాల ప్రవర్తనను అధ్యయనం చేసి వేగంగా, ఖచ్చితంగా, భద్రంగా పనిచేసే కంప్యూటర్లు, కమ్యూనికేషన్ సిస్టమ్స్, సెన్సార్లు తయారు చేయడం.

**వేగాన్ని పెంచుతుంది...**

పాత ఎద్దుల బండితో పొలంలోని పంటను మిల్లుకు తీసుకొని వెళ్లటానికి కొన్ని గంటల సమయం పడితే క్రొత్త ట్రాక్టర్‌తో, కొన్ని నిముషాలలో తీసుకొని వెళ్ళవచ్చు. సరళమైన భాషలో, క్వాంటమ్ టెక్నాలజీ అనేది వేగాన్ని పెంచుతుంది.

**100 ఏళ్ల పాత ఆవిష్కారం:**

అల్బర్ట్ ఐన్‌స్టీన్, మాక్స్ ప్లాంక్, నీల్స్ బోర్ లాంటి శాస్త్రవేత్తలు దాదాపు 100 ఏళ్ల క్రితమే "చిన్న కణాలు కూడా పెద్ద అద్భుతాలు చేస్తాయి" అని కనుగొన్నారు. అప్పట్లో ఇది పుస్తకాల శాస్త్రం, ఇప్పుడు ఇది మన చేతుల్లోకి వస్తున్న టెక్నాలజీ.

**క్వాంటమ్ టెక్నాలజీ లో ప్రపంచంలోనే ముందున్న దేశాలు:**

చైనా – హ్యాక్ చేయలేని కమ్యూనికేషన్ సిస్టమ్స్
అమెరికా – మెరుపువేగం గల క్వాంటం కంప్యూటర్లు
భారత్ –పెద్ద ఎత్తున పరిశోధనలు, పెట్టుబడులు

**ఎవరు నేర్చుకోవచ్చు?**

సైన్స్ విద్యార్థులు, ఇంజనీరింగ్ విద్యార్థులు, ఆర్ట్స్ విద్యార్థులు అందరూ ఈకోర్సు నేర్చుకోవచ్చు.

సైన్స్ విద్యార్థులు – భౌతికశాస్త్రం ఈ టెక్నాలజీ కు ఆయువుపట్టు. అలానే, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, గణితం లు కీలకం అవుతాయి.

ఇంజనీరింగ్ విద్యార్థులు – కొత్త పరికరాలు, సాఫ్ట్‌వేర్‌లు రూపొందించడం.

ఆర్ట్స్ విద్యార్థులు – ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, డిజైన్, డేటా విశ్లేషణ, ప్రభుత్వ విధానాలు.

**మన జీవితాలకి ఉపయోగాలు:**




1. ఆసుపత్రుల్లో – వ్యాధిని త్వరగా, ఖచ్చితంగా గుర్తించడం.
2. సైన్యంలో – శత్రువులు పసిగట్టలేని రహస్య సమాచారం పంపడం.
3. వాతావరణం – ఖచ్చితమైన అంచనాలు.
4. వ్యాపారం – పెద్ద లెక్కలు క్షణాల్లో తేల్చేయడం.

**ప్రస్తుత సన్నాహాలు:**

ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం, నాగార్జున యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ, జేఎన్టీయూ కాకినాడలో కోట్ల రూపాయలతో క్వాంటమ్ టెక్నాలజీ కు సంబంధించిన అత్యాధునిక ల్యాబొరేటరీల నిర్మాణాలు మొదలు కానున్నాయి.

**వాస్తవం- సమస్య:**

క్వాంటం టెక్నాలజీకి మూలం భౌతిక శాస్త్రం. భౌతిక శాస్త్రం అన్ని శాస్త్రాలకు పునాది అనే విషయం తెలిసిందే. కానీ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో దాని స్థితి దుర్భరంగా ఉంది. రాష్ట్రంలోని 156 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కేవలం 15కు లోపే ఈ కోర్సు కొనసాగుతోంది.

దీని ప్రధాన కారణం నూతన విద్యా విధానం (NEP). కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానాన్ని, మునుపటి ప్రభుత్వం స్టేక్‌హోల్డర్లు, విద్యార్థులు, అధ్యాపక సంఘాల అభిప్రాయం లేకుండానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేసింది. ఉన్నత విద్యా మండలి మరియు డిగ్రీ కళాశాల కమిషనరేట్ అధికారుల అనాలోచిత విధి విధానాలతో భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రాలు, గణితం, రసాయన శాస్త్రం వంటి సైన్స్ కోర్సులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి నిర్బంధం గా తొలగించబడ్డాయి. దీనితో, ఆయా కళాశాలలో కోట్ల రూపాయల విలువైన ల్యాబ్‌లు నిరుపయోగమైపోయాయి.

ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ బూమ్ వచ్చింది. ఈ సమయంలో భౌతిక శాస్త్రం, ఇతర సైన్స్ కోర్సులను ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు తిరిగి అందుబాటులోకి తెచ్చి, రాబోయే ఉద్యోగాలలో మన యువతకు ఉపాధి అందిపుచ్చుకొనే అవకాశాలను పునస్థాపితం చేయాలి. ఇది కేవలం విద్యార్థుల భవిష్యత్తుకే కాదు, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా అత్యంత కీలకం.

డా. మహమ్మద్ నయీం
ప్రతిభ పురస్కార గ్రహీత
సైన్స్ పుస్తక రచయిత
భౌతిక శాస్త్ర అధ్యాపకులు



## డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్.,

# జాగ్రఫీ



## భారతదేశం - నదులు

1. భారతదేశంలో అత్యధిక పరీవాహక ఉన్న నది ఏది?
   ఎ. గంగా బి. బ్రహ్మపుత్ర
   సి. గోదావరి డి. సింధు
2. గంగానది బంగ్లాదేశ్‌లో బ్రహ్మపుత్ర నదిని కలుపుకున్న తరువాత ఏ పేరుతో పిలువబడుతుంది?
   ఎ. జమునా బి. పద్మ
   సి. మేఘన డి. గంగానది
3. గోదావరి నది సముద్రంలో కలిసే ముందు ఎన్ని పాయలుగా చీలుతుంది?
   ఎ. 2 బి. 3 సి. 4 డి. 7
4. ఇందులో ఏది సింధూ నది యొక్క ఉపనది?
   ఎ. యమున బి. గోదావరి
   సి. బియాస్ డి. కోసి
5. గంగోత్రి సమీపంలో పుట్టుచున్న నది
   ఎ. అలక్ నంద బి. భగీరథ
   సి. కావేరి డి. మహీనది
6. ద్వీపకల్ప నదులలో పెద్దది?
   ఎ. కృష్ణా బి. కావేరి
   సి. గోదావరి డి. మహానది
7. వరదలకు పేర్గాంచిన నది?
   ఎ. కావేరి బి. కృష్ణా
   సి. గోదావరి డి. బ్రహ్మపుత్ర
8. కృష్ణా నది యొక్క జన్మస్థానము
   ఎ. నాసిక్ బి. మహాబలేశ్వర్
   సి. అమర్ కంటక్ డి. ముల్టాయి
9. పగులు లోయ గుండా ప్రవహిస్తున్నటువంటి నది
   ఎ.సింధూ బి. గంగా
   సి. బ్రహ్మపుత్ర డి. నర్మదా
10. హీరాకుడ్ ప్రాజెక్టు ఏ నదిపైన కలదు?
   ఎ. శరావతి బి. మహానది
   సి. ఇంద్రావతి డి. కావేరి
11. భారతదేశంలో పొడవైన ప్రాజెక్టు ఏ నదిపైన కలదు?
   ఎ. సట్లెజ్ బి. కృష్ణా
   సి. మహానది డి. దామోదర్
12. బ్రహ్మపుత్ర నదిని అరుణాచల్ ప్రదేశ్‌లో ఏమని పిలుస్తున్నారు?
   ఎ. సాంగ్ పో బి. జమున
   సి. మేఘనా డి. దిహాంగ్
13. క్రిందివానిలో అంతర్జాతీయ నది కానిది?
   ఎ. సింధూ బి. గంగా
   సి. బ్రహ్మపుత్ర డి. గోదావరి
14. తూర్పుగా ప్రవహించే నది కానిదేది?
   ఎ.గోదావరి బి. కావేరి
   సి. తపతి డి. కృష్ణా
15. భగీరథ,అలక్ నంద నదులు ఎక్కడ కలుస్తున్నాయి?
   ఎ. రుద్రప్రయాగ బి. క్షేత్రప్రయాగ
   సి. విష్ణుప్రయాగ డి. దేవప్రయాగ
16. గంగానది పశ్చిమబెంగాల్ లో ఏమని పిలుస్తారు?
   ఎ. గంగానది బి. హుగ్లీనది
   సి. పద్మానది డి. హౌరా నది
17. భారతదేశంలో పొడవైన కాలువ ఈ నది కి అనుసంధానంగా ఉన్నది.
   ఎ. సింధూ-గంగా బి. రావి-బియాస్
   సి. బియాస్-సట్లెజ్ డి. గంగా-బ్రహ్మపుత్ర
18. కావేరి నది ఈ రాష్ట్రంలో జన్మిస్తుంది.
   ఎ. తమిళనాడు బి. కర్ణాటక
   సి. మధ్యప్రదేశ్ డి. ఉత్తరప్రదేశ్
19. గంగా-యమున-సరస్వతి నదుల కలయికను ఇలా అంటారు.
   ఎ. సాగరసంగమం బి. త్రివేణి ప్రయాగ
   సి. త్రివేణి సంగమం డి. పైవేవీ కావు
20. క్రింది వానిలో త్రివేణి సంగమం ఎక్కడ ఏర్పడుతుంది?





   ఎ. అంతర్వేది బి. భాసర
   సి. కాళేశ్వరం డి. తంగడి
21. నదులను అధ్యయనం చేయు శాస్త్రం
   ఎ. మొటియోరలజి బి. సిస్మోలజి
   సి. పోటామాలజి డి. క్లైమాటాలజి
22. భీమ నది దేనికి ఉపనది?
   ఎ. కృష్ణా బి. గోదావరి
   సి. నర్మదా డి. కావేరి
23. కావేరి నది జల వివాదంలో ఉన్న ముఖ్య రాష్ట్రాలు
   ఎ. మహారాష్ట్ర-కర్ణాటక బి. తమిళనాడు-కర్ణాటక
   సి. ఆంధ్రప్రదేశ్-కర్ణాటక డి. కేరళ-కర్ణాటక
24. గోదావరి నదికి మరో పేరు
   ఎ. దక్షిణగంగా బి. వృద్ధగంగా
   సి. తెలివాహన డి. పైవన్నియు
25. కుంచికల్ జలపాతం ఏ నదిపైన ఉన్నది?
   ఎ. నర్మదా బి. శరావతి
   సి. వరాహి డి. కావేరి
26. అష్టముడి-వెంబనాడ్ సరస్సులు ఉన్న రాష్ట్రం
   ఎ. తమిళనాడు బి. కేరళ
   సి. కర్ణాటక డి. గోవా
27. క్రింది వానిలో గిరి కర్ణిక అని ఏ నదిని పిలుస్తారు?
   ఎ. మాహి బి. నర్మదా
   సి. తపతి డి. సబర్మతి
28. దక్షిణ భారతదేశంలో రెండవ పొడవైన నది
   ఎ. కృష్ణా బి. గోదావరి
   సి. మహానది డి. కావేరి
29. రైన్ ఆఫ్ ఇండియా అని ఏ నదిని పిలుస్తారు?
   ఎ.కృష్ణా బి. గోదావరి
   సి. కావేరి డి. మహానది
30. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏఏ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది?
   ఎ. అస్సాం-మణిపూర్
   బి. సిక్కిం-అరుణాచల్ ప్రదేశ్
   సి. అస్సాం-అరుణాచల్ ప్రదేశ్
   డి. మేఘాలయ - నాగాలాండ్
31. క్రింది వాటిలో సరైన వరుస ఏది?
   ఎ. బియాస్, రావి, జీలం, చీనాబ్, సట్లెజ్
   బి. రావి, బియాస్, సట్లెజ్, జీలం, బినాబ్
   సి. సట్లెజ్, జీలం, బియాస్, రావి, బినాబ్
   డి. జీలం, చినాబ్, రావి, బియాస్, సట్లెజ్
32. 'యు' ఆకారంలో ప్రవహించు నది ఏది?
   ఎ. సట్లెజ్ బి. ఇంద్రావతి
   సి. యమున డి. సబర్మతి
33. శివ సముద్రం జలపాతం ఏ నదిపై ఉన్నది?
   ఎ. కావేరి బి. శరావతి
   సి. వారాహి డి. కడెం
34. జువారి, మండావి నదులు ఏ రాష్ట్రంలో ప్రవహిస్తున్నాయి.
   ఎ. కర్ణాటక బి. కేరళ
   సి. మహారాష్ట్ర డి. గోవా
35. వింధ్య-సాత్పూరా పర్వతాలు మధ్య గుండా ప్రవహించే నది?
   ఎ. గోదావరి బి. సబర్మతి
   సి. నర్మదా డి. మహి
36. ఈ క్రింది వానిలో అంతర్జాతీయ ఉపనది?
   ఎ. సట్లెజ్ బి. రావి
   సి. బియాజ్ డి. జీలం
37. నర్మదా యొక్క కవలగా ఏ నదిని పిలుస్తున్నారు?
   ఎ. తపతి బి. సబర్మతి
   సి. చంబల్ డి. మహి
38. టీ కప్పు మైదానం ఏ నది వల్ల ఏర్పడుతుంది?
   ఎ. మహి బి. మహా
   సి. గోదావరి డి. కావేరి
39. ఏ నదిని శిల్పుల నది అని పిలుస్తున్నారు?
   ఎ. గోదావరి బి. కావేరి
   సి. నర్మదా డి. కృష్ణా
40. నర్మదా నదిపై ఉన్న జలపాతాలు
   ఎ. కపిలదార బి. దువనదార
   సి. సహస్రదార డి. పైవన్నియు
41. క్రింది వానిలో సరైనది కానిది ఏది?
   ఎ. పెన్నా-ఇంద్రావతి బి. కావేరి-హేమవతి
   సి. కృష్ణా-కోయానా డి. యమునా-ఆగ్రా
42. క్రిందివాటిని జతపరచండి
   1. కావేరి ఎ. నంది దుర్గ కొండలు
   2. తుంగభద్ర బి. అగస్త్య మలై కొండలు
   3. పెన్నా సి. వరాహ గిరి కొండలు
   4. తామ్రాపాని డి. బ్రహ్మగిరి కొండలు
   ఎ. 1-ఎ,2-బి,3-సి,4-డి
   బి. 1-డి,2-సి,3-ఎ,4-బి
   సి. 1-బి,2-సి,3-డి,4-ఎ
   డి. 1-సి,2-డి,3-ఎ,4-బి
43. గోదావరి నదిపై తొలి డ్యాం ఏది?
   ఎ. నాగార్జున సాగర్ బి. బాబ్లి
   సి. జయక్ వాడ/గంగాపూర్ డి. పైవేవీ కావు
44. భారతదేశంలో పొడవైన కాలువ
   ఎ. భైరవాని తిప్ప బి. తిప్పాయి ముఖ
   సి. శారద డి. ఇందిరా
45. తాపి మేస్త్రీలు నిర్మించిన ప్రాజెక్టు ఏది?
   ఎ. బాక్రా నంగల్ బి. నాగార్జునసాగర్
   సి. హీరాకుడ్ డి. తెహ్రీ
46. క్రింది వాటిని జతపరుచుము
   1. రుద్ర మాత కాలువ ఎ. ఉత్తరప్రదేశ్
   2. భైరవాని తిప్ప కాలువ బి. గుజరాత్
   3. శారద కాలువ సి. రాజస్థాన్
   4. ఇందిరా కాలువ డి. ఆంధ్రప్రదేశ్
   ఎ. 1-సి,2-ఎ,3-బి,4-డి
   బి. 1-డి,2-సి,3-బి,4-ఎ
   సి. 1-ఎ,2-బి,3-సి,4-డి
   డి. 1-బి,2-డి,3-ఎ,4-సి
47. సరస్వతి నదిని ప్రస్తుతం ఏమని పిలుస్తున్నారు?
   ఎ. గిరికర్ణిక బి. సబర్మతి
   సి. ఘగ్గర్ డి. చంబల్
48. కేరళ-తమిళనాడులకు వివాదాస్పదమైన ప్రాజెక్టు
   ఎ. ముళ్ళపెరియార్ బి. ఆల్మట్టి
   సి. బాబ్లి డి. కావేరి నది జలాలు
49. బైసన్ గార్జ్ ద్వారా ప్రవహించే నది?
   ఎ. బ్రహ్మపుత్ర బి. గోదావరి
   సి. కృష్ణా డి. కావేరి
50. ఏ నదిని రాయలసీమ జీవకళ గా పిలుస్తున్నారు?
   ఎ. పెన్నా బి. కావేరి
   సి. కృష్ణా డి. తుంగభద్ర

**జవాబులు :**

1)ఎ, 2)సి, 3)డి, 4)సి, 5)బి, 6)సి, 7)డి, 8)బి, 9)డి, 10)బి, 11)సి, 12)డి, 13)డి, 14)సి, 15)డి, 16)సి, 17)సి, 18)బి, 19)సి, 20)సి, 21)సి, 22)ఎ, 23)బి, 24)డి, 25)సి, 26)బి, 27)డి, 28)ఎ, 29)బి, 30)సి, 31)డి, 32)సి, 33)ఎ, 34)డి, 35)సి, 36)ఎ, 37)ఎ, 38)బి, 39)డి, 40)డి, 41)ఎ, 42)బి, 43)సి, 44)డి, 45)బి, 46)డి, 47)సి, 48)ఎ, 49)బి, 50)ఎ

పాదం సుధాకర్
ఫ్యాకల్టీ
9849972622



### రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# GENERAL ENGLISH for All Competitive Exams

## PREPOSITION

**Meaning :** A word used before noun/ pronoun to determine relation between that noun/ pronoun and the other words present in the sentence. Let us discuss this chapter under the following captions.

I) Sets of prepositions

II) Rules with regard to usage of prepositions

III) Words with appropriate Prepositions

**I. Sets of Prepositions :**

**1) On - Above**

**On :** It is to be used when the things are in touch/ contact.

**Above :** It is to be used when the things are not in touch/ contact.

Ex. : a) The glass is on the table

Here, glass and table are in touch

b) The Sky is above our head.

Here, these two things are not in touch.

**2) On-Upon**

**On :** It is to be used when there is no movement.

**Upon :** It is to be used when there is movement.

Ex. : a) The glass is on the table. (Here is no movement)

b) The puppy jumped upon the chair (here is movement)

**3) Above - Over**

**Above :** It is to be used when the things are not in touch and at the same time when there is no movement.

**Over :** It is to be used when the things are not in touch and when there is movement.

Ex. : a) The roof is above our heads. (Not in touch and there is no movement)

b) The birds flew over our heads. (not in touch and there is no movement.

**4) In -Into**

**In :** It is to be used when the thing is at rest. (i.e. when there is no movement)

**Into :** It is to be used when there is movement.

Ex. : a) She is in the class room (No movement)

b) He ran into the class room (Here is movement)


**5) With-By**

**With :** It is to be used in case of instruments.

**By :** It is to be used to represent doar of action.

Ex. : a) Cut this bread with a knife. (Here, 'Knife' is an instrument. So, 'with' is used)

b) Ravana was killed by Rama (Here "Rama" is doer of that action. i.e. Killing Ravana. So, 'by' is used).




## PREPOSITIONS

**6) Between -Among**

**Between :** It is to be used in case of two things/ two persons.

**Among :** It is to be used in case of more than two things.

Ex. : a) There is no misunderstanding between those two brothers.

b) Distribute these pens among those ten students.

**7) Since - For**

**Since :** It is used to indicate a particular point of time.

For : It is to be used to indicate a particular period of time.

Ex. : a) I have been living in this country since 1990.

b) I have been living in this country for thirty years.

(Here, 1990 is point of time, and '30 years' is period of time.)

**8. From :** It can be used for both time and place.

Ex. : a) He has been waiting here from Monday.

b) He wants to travel from Mumbai to Delhi.

**Since :** It is to be used to indicate time.

Ex. : He has been waiting here since 8 A.M.

**NOTE :** To indicate time in connection with future, 'from' is to be used instead of 'since'.

Ex. : He will not send money from Sunday (Correct)

He will not send money since sunday (Wrong)

**9. 'At' and 'In'**

i) In connection with places, 'at' should be used before smaller places and 'in' should be used before bigger places.

Ex. : He has been living at Gandhi Nagar in Chennai.

ii) In connection with time, 'at' is used to indicate a specific point of time and 'in' is used to indicate a specific duration of time.

Ex. : a) He reaches school at 9 A.M.

b) He comes back from school in the evening.

**10. "in" and "Within" :**

'in' is used to indicate at the ending of some time in future.

"within" is used to indicate before the ending of sometime in future.

Ex. : i) Please come back and rejoin in four days. (It gives the sense of fourth day)

ii) Please submit your report within a month. (It gives the sence of 'before expiry of one month)

**11. 'After' and 'Behind' :**

'After' is to be used when there it is intention to catch.

**Behind :** It is to be used when there is no intention to catch.

Ex. : a) The policeman is running after the thief. (Here is intention to catch)

b) The cat is running after the rat. (Here is intention to catch)

c) The dog is walking behind it's boss. (Here is no intention to catch)

**12. Besides and Beside :**

"Besides" means " In addition to".

Beside means 'By the side of"

Ex. : a) Besides richness, she has pride also. ( In addition to richness, she has pride also. It means : She is not only rich but also proud).

b) There is a pond beside our house. (There is a pond by the side of / adjacent to our house.)

**II. Rules with regard to usage of Prepositions :**

**1)Don't use'to' before the word 'home'**

Ex. : Are you going home? (Correct)

Are you going to home? (Wrong)

Note : If you use any possessive form before the word 'home', 'to' should be used.

Ex. : Are you going to my home? (Correct)

('My' is possessive form used before home. So, we have to say 'to my home' / 'to their home' etc.)

2) Don't use any preposition after transitive verbs like - discuss, orders, describe, attack, demand etc. in active voice.

Ex. : a) He ordered for a cup of tea (wrong)

He ordered a cup of tea (Correct)

b) He attacked on me on the way (Wrong)

He attacked me on the way (Correct)

c) The customer demanded for payment (Wrong)

The customer demanded payment (Correct)

NOTE :

i) A verb is said to be transitive verb when it takes the object directly without the help of any preposition.

Ex. : He resembles his father. (Correct). [Here, 'resemble' is transitive verb. It is capable of taking the object 'his fater' directly. So, we should not use any preposition like to, with etc.,]

He resembles to/with his father . (Wrong)

ii) In passive voice, we will use preposition 'by' after these transitive verbs.

Ex. : The customer demanded payment (Active voice).

Payment was demanded by the customer. (It is passive voice. So, 'by' is used after 'demanded' though it is a transitive verb)

iii) After preposition, we use objective form of pronoun.

Ex. : a) He is angry with me. (Here, 'with' is preposition and 'me' is objective form if "I")

b) He talked to her yesterday. (Here 'to' is preposition and 'her' is objective form of 'she')

c) Raghu will not depend on them. (Here, 'on' is preposition and 'them' is objective form of 'they')

iv) When ever our sentence includes two words which are to be followed by two different prepositions, those two prepositions should be used.

Ex. : a) He is fond of and well versed in music.

('fond' takes 'of' and 'verse' takes 'in')